అప్లికేషన్ మరియు విద్యార్హత సర్టిఫికేట్లను ఎక్కడ సబ్మిట్ చేయాలి?

పరీక్ష కేంద్రం ఏ జిల్లా అయితే ఆ జిల్లా విద్యా శాఖాధికారి వారి కార్యాలయంలో సబ్మిట్ చేయవలెను.

అప్లికేషన్ తో పాటు ఏ ఏ సర్టిఫికేట్ లను జతపరచాలి?

పదవ తరగతి సర్టిఫికేట్ మరియు టెక్నికల్ కోర్సుకి సంబంధించిన సర్టిఫికేట్ లు జిల్లా విద్యా శాఖాధికారి వారి కార్యాలయం లో సబ్మిట్ చేయవలెను.

ఒరిజినల్ సర్టిఫికేట్ లు తీసుకెళ్ళాలా?

ఒరిజినల్ సర్టిఫికేట్లు తీసుకెళ్లవలెను. ఒరిజినల్ సర్టిఫికేట్లు చూసిన తరువాత మాత్రమే జిరాక్స్ కాపీలు జిల్లా విద్యా శాఖాధికారి వారు తీసుకుంటారు.

వయసు తక్కువ అయిన వారికి ఏమయినా ఏజ్ కండోనేషన్ ఉంటుందా?

ఈ కోర్సు కి ఏజ్ కండోనేషన్ ఏమి ఉండదు. ఖచ్చితం గా 18 సంవత్సరాలు నిండి ఉండాలి మరియు 45 సంవత్సరాలు దాటకూడదు.

కోర్సు చేసే విద్యార్థులు ఉండటానికి ప్రభుత్వం వారు వసతి ఏమయినా ఏర్పాటుచేస్తారా?

విద్యార్థులు ఉండటానికి వసతి ఏమి ఏర్పాటు చేయరు. ఎవరి వసతి వారే చూసుకొనవలెను.

కోర్సు చేసే వాళ్ళకి ప్రభుత్వం వారు భోజన వసతి ఏమయినా ఏర్పాటుచేస్తారా?

భోజన వసతి ఏమి ఏర్పాటు చేయరు. ఎవరి భోజన వసతి వారే ఏర్పాటు చేసుకొనవలెను.

తరగతులు ఎప్పుడు ప్రారంభం అవుతాయి?

మే నెల 1 వ తారీఖు నుండే ప్రారంభం అవుతాయి.

42 రోజులూ తరగతులకు తప్పకుండా హాజరు అవ్వాలా?

తప్పకుండా హాజరు అవ్వాలి. హాజరు తక్కువ అయిన వారిని పరీక్షకు అనుమతించరు.

ట్రైనింగ్ సెంటర్ ఎక్కడ ఉంటుంది?

ట్రైనింగ్ సెంటర్ ఎక్కడ అనేది సంబంధిత జిల్లా విద్యా శాఖాధికారి వారు మాత్రమే నిర్ణయిస్తారు. కావున జిల్లా విద్యా శాఖాధికారి వారి కార్యాలయంలో తెలుసుకొనవలెను.

ట్రైనింగ్ కి సంబంధించి పూర్తి వివరాలు సంబంధిత జిల్లా విద్యా శాఖాధికారి వారి కార్యాలయంలో తెలుసుకొనవలెను.